క్లుప్తంగా

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ



అరటి పండ్లు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నల్లగొండ టౌన్ : కంబాల శివలీలారెడ్డి ఫౌండేషన్ సభ్యుడు ఎండీ.అక్రమ్ పుట్టినరోజు సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శివలీలారెడ్డి సోమవారం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు, సహాయకులకు అరటి పండ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండమీద అంజయ్య, ఆర్‌ఎంపీలు, సామాజిక సేవా కార్యకర్తలు దాసోజు కృష్ణమాచారి, భిక్షాల మహేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం



బీజేపీ నూతన కమిటీ సభ్యులు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల బీజేపీ నూతన కమిటీని సోమవారం నియమించారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు పల్లె ప్రకాశ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యక్షులుగా నకిరేకంటి మహేష్, ధర్నబోయిన గంగాధర్, మామిడి రాజు, మార్త మునిరాజు, పగిడోజు బ్రహ్మచారి, జనరల్ సెక్రటరీలుగా ఆలకుంట్ల కిరణ్‌కుమార్, గంటికంపు మధు, సెక్రటరీలుగా జక్కల శంకర్, సుంకిశాల జానయ్య, చింతరెడ్డి సందీప్‌రెడ్డి, శ్రీరామదాసు నాగబ్రహ్మచారి, చెనగోని శ్రీకాంత్, ట్రెజరర్‌గా నక్క రాము, అధికార ప్రతినిధులుగా సుంకిశాల సైదులు, గంటికంపు నాగరాజులను నియమించారు.

కేసు నమోదు

రామగిరి(నల్లగొండ): రోడ్డు ప్రమాద ఘటనలో తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తానేదార్‌పల్లికి చెందిన సుంకరబోయిన యాదగిరి, సాగర్ల వెంకటేష్‌తో కలిసి మార్చి 30వ తేదీన ద్విచక్ర వాహనంపై నకిరేకల్‌కు బయలుదేరారు. చిన్న సూరారం వద్ద ముందుగా వెళ్తున్న ఆటో బోల్తా పడడంతో ఆటోను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో సాగర్ల వెంకటేష్‌కు భుజం విరిగింది. యాదగిరికి స్వల్ప గాయాలయ్యాయి. యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాజు తెలిపారు.

గొడుగులు అందజేత



గొడుగులు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

నకిరేకల్: పట్టణంలోని రోడ్ల వెంట చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికి స్థానిక లయన్స్ క్లబ్, నవ్య క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గొడుగులు అందజేశారు. అదేవిధంగా స్థానిక పద్మశాలి కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న పెండెం యాదగిరికి క్లబ్ సభ్యులు 25 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ రావిరాల అశోక్, నవ్య క్లబ్ అధ్యక్షురాలు కందాల శోభాశ్రీనివాస్‌రెడ్డి, ప్రతినిధులు రాంమోహన్ రావు, రమాదేవి, మూడుదుడ్ల శ్రీనివాస్, గోలి పద్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశాన్ని కలిసిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



ఎమ్మెల్యే వీరేశంతో కిరణ్‌కుమార్‌రెడ్డి

నకిరేకల్: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సహకరించాలని కోరారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, పూజర్ల శంభయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య, ఆవుల వేణు ఉన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న భీమానాయక్

మర్రిగూడ: మండలంలోని రాజాపేటతండా గ్రామపంచాయతీ పరిధిలోని పద్మశాలి కాలనీలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ధ్వజస్తంభం ఏర్పాటుకు వట్టిపల్లి మాజీ ఎంపీటీసీ రమావత్ భీమానాయక్–లలిత దంపతులు సోమవారం రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో చెరుపల్లి ఈశ్వర్, రాజేందర్, కోటేష్, జయప్రకాశ్, పెద్దులు, భిక్షం, రవి, చుక్కయ్య, లక్ష్మణ్‌నాయక్, ముత్యాలు, నరేష్, దశరథ, విజయ్‌కాంత్ పాల్గొన్నారు.

రైతుల వివరాలు నమోదు చేయాలి

- నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నల్లగొండ రూరల్ : ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ట్యాబ్‌లో రైతుల వివరాలు నమోదు చేయాలని ఆర్డీఓ రవి సిబ్బందికి సూచించారు. నల్లగొండ మండలంలోని కొత్తపల్లి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు సీరియల్ నంబర్ కేటాయించి వివాదం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. అదేవిధంగా తొరగల్, మేళ్లదుప్పలపల్లి, నర్సింగ్‌బట్ల, కుదావాన్‌పూర్, పెద్దసూరారం, చిన్నసూరారం, అప్పాజిపేట గ్రామాల్లో ఏపీఎం వినోద ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, డీటీ లింగస్వామి, సీసీలు గీత, నర్సింహ, అజయ్, రైతులు వజ్జె సత్యనారాయణ యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో..

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. మండలంలోని ఎర్రగడ్డలగూడెం, పజ్జూరు, తానేదార్‌పల్లి, రామలింగాలగూడెం, అంతయ్యగూడెం, అనిశెట్టి దుప్పలపల్లి, గోదవారిగూడెం, మామిడాలలో ఐకేపీ కేంద్రాలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో అంతయ్యగూడెం స్పెషల్ అధికారి అబేదాబేగం, ఏపీఎం శ్రీదేవి, సువర్ణ, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

కనగల్ మండలంలో..

కనగల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని కనగల్ ఏపీఎం సంకు హరి అన్నారు. సోమవారం మండలంలోని చర్లగౌరారం, దర్వేశిపురం, తిమ్మన్నగూడెం, ఎస్ లింగోటం, చెట్లచెన్నారం, తుర్కపల్లి, పర్వతగిరి, దొరేపల్లి, శాబ్దులాపురం, రేగట్టె, కురంపల్లి, పానుగోడు, రామచంద్రపురం, జి యడవల్లి, మదనాపురం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో సీఆర్‌పీ జానకి, సీసీలు విజయకుమారి, నరసింహ, ప్రభాకర్, వసంత మహిళా సమాఖ్య సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

చిట్యాల మండలంలో..

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిట్యాల తహసీల్దార్ కృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని వనిపాకల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ ఏపీఎం పద్మ ప్రారంభించారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని అయిటిపాముల, కురుమర్తి, చెర్వుఅన్నారం, ముత్యాలమ్మగూడెం, మునుకుంట్ల, ఈదులూరు, నారెగూడెం, పరడ గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలను తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ ప్రారంభించారు. అదేవిధంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో కట్టంగూర్, బొల్లేపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ క్లస్టర్ అధికారి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వరిధాన్యం తేమ 17శాతం మించరాదన్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను తీసుకొచ్చి తమ పేరు నమోదు చేసుకొని టోకెన్ తీసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్‌రావు, ఐకేపీ ఏపీఎం కస్పరాజు సైదులు, సీఈఓ మల్లారెడ్డి, కాడింగు శంకర్, చెరుకు చంద్రయ్య, సైదమ్మ ఎస్‌ఆర్‌పీ స్వాతి పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని నకిరేకల్ సివిల్ సప్లయ్ డీటీ ఆర్.జ్యోతి సూచించారు. మండలంలోని కాసనగోడు, బొప్పారం, గుడివాడ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం బి.యాదమ్మ, వ్యవసాయ శాఖ ఏఈఓ వీరేష్, సీఆర్పీ శాతం, సీసీలు రాజ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారం మండలంలో..

శాలిగౌరారం: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ లక్ష్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందన్నారు. ప్రభుత్వం 'ఏ' గ్రేడు రకం ధాన్యానికి రూ. 2203, 'బి' గ్రేడు రకం ధాన్యానికి రూ. 2183 అందించి ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. అదేవిధంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో తిరుమలరాయుని గూడెం, ఆకారం, అడ్లూరు, ఊట్కూరు గ్రామాల్లో, ఐకేపీ ఆధ్వర్యంలో గురుజాల, భైరవునిబండ, రామాంజాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చీనానాయక్, ఐకేపీ ఏపీఎం జానకి, పీఏసీఎస్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు, చైర్మన్ తాళ్లూరి మురళి, ఏఈఓ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు మండలంలో..

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం మైసేశ్వరరావు, ఏఈఓ దుర్గాభవాని, సీసీ శ్రీనివాస్, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్ : కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ రవి



అనిశెట్టి దుప్పలపల్లిలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్పెషల్ అధికారి అబేదాబేగం



కట్టంగూర్ : మునుకుంట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ ప్రసాద్



శాలిగౌరారం : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ లక్ష్మయ్య



చిట్యాల: తాళ్లవెల్లెంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ కృష్ణ



కనగల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం హరి



మునుగోడు: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



కేతేపల్లి: గుడివాడలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీటీ సీఎస్ జ్యోతి

'కార్మికుల హక్కులను కాలరాసిన బీజేపీ'

మునుగోడు: కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాలరాసిందని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను ఆరోపించారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్మిక సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం కుట్రలుచేసి వాటిని రద్దుచేసి 4 కోడ్‌లుగా విభజన చేసిందన్నారు. బెల్లం శివయ్య, నర్సింహ, దొమ్మాటి గిరి, వెంకన్న, సైదులు, బీమనపల్లి స్వామి, నగేష్, రమణయ్య, వెంకన్న పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటపొలం పరిశీలన

శాలిగౌరారం: మండలంలోని ఆకారం గ్రామంలో దెబ్బతిన్న వరిపంట పొలాన్ని కంపాసాగర్ కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీధర్, రాములమ్మ సోమవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన రైతు సతీష్ తనకున్న పది ఎకరాల భూమిలో ఈ యాసంగిలో 'మహింద్రా'కంపెనీకి చెందిన 'చింట్లు (606)'రకం వంగడాన్ని సాగుచేశాడు. కానీ పంట నిర్ణీత సమయానికంటే ముందుగానే పొట్టదశకు చేరుకోవడంతో పంట మొత్తం దెబ్బతిని దిగుబడి తగ్గింది. దీంతో ఆ రైతు జిల్లా వ్యవసాయ అధికారికి విత్తన లోపం గురించి నెల రోజుల క్రితం ఫిర్యాదు చేశాడు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు పంట పరిశీలనకు వచ్చినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. కాగా సంబంధిత రైతు ఇటీవలే దెబ్బతిన్న భూమిలో పంటకోతను పూర్తిచేశాడు. దీంతో పరిశీలనకు వచ్చిన శాస్త్రవేత్తలు పంట లేకపోవడంతో వరికొయ్యలలో పడిపోయిన వరి కంకులను సేకరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పొలంలో పంట లేకపోవడంతో విత్తన లోపాలను పూర్తిస్థాయిలో గుర్తించడం కొంత కష్టమన్నారు. పరిశీలనకు సంబంధించిన పూర్తి నివేదికను వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలిపారు. వారివెంట ఏఈఓ రంజిత్ ఉన్నారు.



పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చండూరు(గట్టుప్పల్): గట్టుప్పల్ మండల కేంద్రంలోని విద్యా దాయిని ఉన్నత పాఠశాలలో 2002–03 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేత



నిత్యావసర సరుకులు అందజేస్తున్న సతీష్

చండూరు : గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో సోమవారం చండూరులో 20 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా సమితి అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ అందజేశారు. కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, లయన్ మెంబర్స్ గంజి యాదగిరి, మందడి శంకర్‌రెడ్డి, గుంటి వెంకటేశం, డాక్టర్ పోలగోని రమేష్, పున్న వెంకటేశం, సామ రఘుమారెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, గార్లపాటి మహేందర్, వెంకటాచారి, అంజిబాబు, రాపోలు జగదీశ్వర్, రావిరాల రాజు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బుషిపాక యాదగిరి, బోడ విజయ్ పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌ను పరామర్శించిన కేటీఆర్



బండా నరేందర్‌రెడ్డిని పరామర్శిస్తున్న కేటీఆర్

నల్లగొండ: జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డిని సోమవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పరామర్శించారు. కాలికి నొప్పి కారణంగా బీఆర్‌ఎస్ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి నరేందర్‌రెడ్డి హాజరు కాలేకపోయారు. సమావేశం ముగిసిన అనంతరం బండా నరేందర్‌రెడ్డి ఇంటికి కేటీఆర్ వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, భాస్కర్‌రావు, నోముల భగత్, రవీంద్రకుమార్, ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, సైదిరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, చకిలం అనిల్‌కుమార్, అభిమన్యు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు



భక్తాంజనేయ స్వామి ఆలయంలో హోమం చేస్తున్న కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి దంపతులు



వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని సోమవారం మేళ్లచెర్వు త్రిశక్తి ఆత్మక చండీపీఠం గురువు కొంకపాక రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి–కవిత దంపతులు హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మామిళ్ల హనుమంతు, కార్యదర్శి కానుగు కాటమయ్య, కోశాధికారి పబ్బతి యాదయ్య, సాగర్, శ్రీనివాసాచారి, రాజేష్, మాణిక్, కోటి, వేణు, మల్లేష్ పాల్గొన్నారు.

వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు

పట్టణంలోని పెద్ద బండలో గల పురాతన వీరాంజనేయ స్వామి ఆలయాన్ని ఆధునీకరించి సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన, హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు నోముల యాదయ్య, కార్యదర్శి శంకరయ్య, గోగుల శ్రీనివాస్‌యాదవ్, అల్లి సుభాష్‌యాదవ్, సత్తయ్య, జక్కల సైదులు, మల్లయ్య, పరుశరాములు, చిన సైదులు, రాఘవరావు, ప్రణీత్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరిగిరి వెంకట్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ సిరిగిరి వెంకట్‌రెడ్డి, గిరి లింగయ్యతోపాటు ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు నేతి రఘుపతి, సీనియర్ న్యాయవాదులు కె.జవహర్‌లాల్, ఆదిరెడ్డి, నూకల నర్సింహారెడ్డి, జి.వెంకటేశ్వర్లు, పీపీ జి.జవహర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

నకిరేకల్: పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా జరిగేలా సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్, నకిరేకల్ ఏఆర్‌ఓ పూర్ణచంద్ర అన్నారు. నకిరేకల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన ఎన్నికల పీఓ, ఏపీఓ, సెక్టార్ అధికారుల శిక్షణలో ఆయన పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ఎన్నిక నిబంధనలు పాటించాలన్నారు. ఈవీఎంల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో నకిరేకల్ తహసీల్దార్ జమురుద్దున్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బాలయ్య, ఎంఈఓ నాగయ్య, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.



నకిరేకల్ : అధికారులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

పకడ్బందీగా విధులు నిర్వహించాలి

చండూరు: పార్లమెంట్ ఎన్నికల్లో పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఆర్డీఓ సుబ్రహ్మణ్యం పీఓ, ఏపీఓలను ఆదేశించారు. సోమవారం పీఓ, ఏపీఓలకు చండూరులోని డాన్ బాస్కో కళాశాలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పాల్గొని మాట్లాడుతూ పీఓ, ఏపీఓలు విధుల్లో నిర్లక్ష్యంగా వహించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, ఎలక్షన్ డీటీ దీపక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

13న రక్తదాన శిబిరం

నల్లగొండ టౌన్: ఈ నెల 13న జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవనంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 11న మహాత్మా జ్యోతిబాపూలే జయంతి, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలు జిల్లాలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రెమిడాల పరశు రాములు, గాదె నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, కోడిరెక్క మల్లయ్య, ఒంటెపాక కృష్ణ, తక్కెళ్ళపల్లి శ్యామ్, దొంతాల నాగార్జున దోరెపల్లి మల్లయ్య, సోమలింగం, నర్సింహ, శైలజ, బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

కేతేపల్లి: ప్రధాని నరేంద్రమోదీతోనే అన్ని రంగాల్లో దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతుగా సోమవారం కేతేపల్లిలో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీని మూడోసారి ప్రధానిగా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, నాయకులు చెరుకు రోషయ్య, శ్రీనివాస్‌గౌడ్, టి.నర్సింహాచారి, వెంకట్, కృష్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

మర్రిగూడ : సీపీఎం భువనగిరి నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మండలంలోని తిరగండ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు కమ్యూనిస్టు ఉద్యమ కేంద్రాలన్నారు. సీపీఎంతోనే పేద ప్రజలకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, ఉప్పునూతల వెంకటయ్య, చెల్లం నరసింహ, అయిలి కృష్ణయ్య పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న సుధాకర్

శాలిగౌరారం: పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు శ్రమించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలో పోటీలో ఉన్న స్థానికుడైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, పెరుమాండ్ల నరేశ్, బోడ దానయ్య, పల్స సైదులు, రాపర్తి వెంకటేష్, టేకుల రమేశ్, దేవరకొండ జయరాజు, వేముల సైదులు, దాసరి విజయ్, వెంకన్న, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



గ్రాడ్యుయేషన్ డేలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

రామగిరి (నల్లగొండ): పట్టణంలోని శివాజీనగర్‌లో గల విశిష్ట స్కూల్‌లో సోమవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రైమరీ సెక్షన్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కీర్తి నందనరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రవళిక, ఉపాధ్యాయులు రేచల్, స్వప్న, సరోజిని, సరిత, శ్రావణి, నాగమణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కేతేపల్లి: ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని శాలిగౌరారం సీఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేతేపల్లిలో సోమవారం పోలీసులు, ఐటీబీపీ జవాన్లు కవాతు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పాటించాల్సిన నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్నివర్గాల వారు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కేతేపల్లి ఎస్‌ఐ శివతేజ, ఐటీబీపీ కమాండెంట్ ఈశ్వర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు